

# అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గురువారం 01 జనవరి 2026 పేజీలు : 04


# సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరి

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృషితో స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు
- టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్




మున్సిపల్ కార్యాలయం (ఫైల్‌ఫోటో)



ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ మునిసపాలిటీగా కదిరిని అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ జారీ చేయడంపై టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృషి తోనే సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరి అప్‌గ్రేడ్ చేశారని అన్నారు. కదిరి మున్సిపాలిటీపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలక్షన్ గ్రేడ్‌గా మారుస్తూ న్ణియం తీసుకుందన్నారు. ఇప్పటికే కదిరి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, సెలక్షన్ గ్రేడ్‌తో రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చెందడానికి ఎమ్మెల్యే ప్రణాళిక రూపొందించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు.


ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం 4 లో....

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణం -మంత్రి సవిత













## అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

అభివృద్ధి, సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించే విధంగా 2025లో కూటమి ప్రభుత్వ పాలన సాగిందని.. అనంతపురం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడుపూలనాగరాజు పేర్కొన్నారు. నేడు అనంతపురం జిల్లా తెలుగుదేశంపార్టీకార్యాలయంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరయతి గౌస్ మొద్దీన్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామినాయుడు ఇతర టిడిపి నాయకుల తోకలిసి పత్రికాసమావేశం నిర్వహించారు. 2025లో కూటమి ప్రభుత్వం సాధించిన పురోగతి, ప్రజలకు అందిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ ఏడాది దాదాపు 65దాకా పథకాలు అమలుచేసినట్లు జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు తెలిపారు. గత ప్రభుత్వం వినాశనానికి, విధ్వంసానికి ప్రతీక అయితే.. కూటమి ప్రభుత్వం వికాసానికి ప్రతీకగా నిలిచిందన్నారు. 18నెలల్లో అమరావతి నిర్మాణం వేగవంతం కావడంతో పాటు రైల్వే జోన్, పోలవరం నిర్మాణం వంటివి కీలక దశకు చేరుకున్నాయన్నారు. దేశం మొత్తం ఏపీ వైపు చూసే విధంగా పాలన సాగిందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. నరకాసుర పాలన ముగిసి ఏడాదిన్నర గడిచిందన్నారు. జగన్ రెడ్డి 11 లక్షల కోట్లు అప్పులు పెట్టి పోతే..ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌కావడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ పథకాలకు సంబంధించిన సూపర్ హిట్ కార్యక్రమం అనంతపురంలో దిగ్విజయం కావడం 2025 సంవత్సరం ఒక మైలురాయిగా తమకు నిలిచిపోతుందని అన్నారు. అనంతపురం నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా ఆయన వివరించారు.

## దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పింఛన్లు అందిస్తున్నాం

అనంతపురం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు





పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

అనంతపురం డిసెంబర్ 31 ప్రభాతవార్త

నగరంలోని మల్లీశ్వరి రోడ్డు, రుద్రంపేట పంచాయతీలోని చైతన్య కాలనీ, చంద్రబాబు నగర్ లలో వారు గురువారం పంపిణీ చేశారు..ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు..రికార్డు స్థాయిలో పింఛన్ల మొత్తాన్ని పెంచాం.. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పేర్కొన్నారు

## పోలీసుల పనితీరుతో తగ్గిన క్రైమ్ రేట్

- గత సంవత్సరం కంటే ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గింది - పోలీసులకు ప్రశంస పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ పి, జగదీష్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ పి ,జగదీష్



ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న రూరల్ సీఐ ఎన్. శేఖర్ , ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న సిఐ ,రాజేంద్ర యాదవ్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నుంచి,2025 సంవత్సరానికి సంబంధించిన కీలకమైన క్రైమ్ మేజర్ అప్‌డేట్ ను, వార్షిక నేర నివేదికను బుధవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ భవనములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ పి, జగదీష్, విడుదలచేశారు. జిల్లాలోనేరాలు గణనీయంగా తగ్గినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయన్నారు,2024తో పోలిస్తే 2025లో నేరాలు 22.5శాతంతగ్గాయి అని సమర్థవంతమైన పోలీసింగ్, ఆధునిక సాంకేతికత, ప్రజల సహకారంతో నేరాల తగ్గుదల, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నియంత్రణ,సైబర్ నేరాల పై చర్యలు, డ్రోన్ పోలీసింగ్,వరకు అనంతపురం జిల్లా మరింత సురక్షితంగా మారిందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.2024లో జిల్లాలో మొత్తం 8,841 నేరాలు నమోదు కాగా,2025లో ఈ సంఖ్య 6,851కు తగ్గింది. అంటే 22.5 శాతం నేరాల తగ్గుదల. ఆస్తి సంబంధ నేరాలు. దొంగతనాల కేసులు 530 నుంచి 527కు తగ్గాయి.చైన్ స్నాచింగ్‌లు, మర్డర్ ఫర్ గెయిన్ కేసులు గణనీయంగా తగ్గాయి.2025లో 5.15 కోట్లవిలువైన ఆస్తి 55శాతం రికవరీ సాధించారు. సీసీటీవీ, సాంకేతిక మిగతా 4 లో...

## మహిళల ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు పెద్దపీట

మహిళలకు ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఉచిత గ్యాస్లు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి ఆరామంలో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 మాసాలలో సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రజలకు ఒక సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం పెన్షన్ల పెంపుతో సంక్షేమానికి నాంది పలికిందనీ, దేశంలో 29 రాష్ట్రాల్లో ఎక్కడ ఇంత పెద్ద ఎత్తున అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఏది లేదని కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. తల్లికి వందనం పథకం,శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో 64 కోట్లకు పైగా రైతులకు వారి ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో లక్షలకోట్ల పెట్టుబడులతో ప్రముఖ కంపెనీలు గూగుల్ ,రిలయన్స్, కాగ్నిజెంట్ రేమండ్స్ వంటి పరిశ్రమ లు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చెరువుతో ఏపీ పెట్టుబడుల హబ్ గా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా మహిళల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు మహిళా ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. ప్రజల మద్దతుతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతానని 2026 నూతన సంవత్సరం నుంచే అభివృద్ధికి నాంది పలకాలని అందుకు ప్రజల భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం పుట్టపర్తి కొత్తచెరువు, బుక్కపట్నం మండలానికి చెందిన 250 మంది మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డి.ఎస్.ఓ వంశీకృష్ణారెడ్డి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ చేతుల మీదుగా ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పుట్టపర్తి ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర సందర్భంగా కేకును కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తహసిల్దార్ కళ్యాణ్, సత్యసాయి జిల్లా ఎల్పీజీ గ్యాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజీవ్, వెంగళమ్మ చెరువు సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ ఏఈ దేవి మెప్మా అధ్యక్షురాలు పద్మావతి, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, పుల్లప్ప, బేకరీ నాయుడు, మంజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన దక్షతకు.. నిలువెత్తు దర్పణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

- ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపిలో పెన్షన్ల పంపిణీ - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల ప్రగతిని ఆకాంక్షించి రాష్ట్ర అభివృద్ధి మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరజిల్లాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి సంక్షేమ పథకాల లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు రాజీవ్ నగర్‌లో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపిలో 18 నెలల కూటమి పాలనలో సుమారు 50వేల కోట్లకుపైగా సామాజిక పెన్షన్లకు డబ్బులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానానికి అనుగుణంగా ప్రజలపై ఆయనకున్న ప్రేమ, ఈ రాష్ట్రంపై ఆయనకు ఉన్న అభిమానం, పింఛన్ల పంపిణీ ద్వారా తెలుస్తోందన్నారు. ప్రతి నెల 1న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయాన ఏదో ఒక మారుమూల గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజల మధ్యకు పోతున్నారన్నారు. నవంబర్ 1న ముఖ్యమంత్రి మంత్రి స్వయానా కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు అంతా ప్రతి నెలా ప్రజల మధ్యకు వెళ్లి పెన్షన్ల పంపిణీ చేసేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. గత వైసిపి హయాంలో జగన్ బటన్ నొక్కుతూ ప్యాలెస్‌లో కూర్చుని ప్రజల మధ్యకు వెళ్లకుండా పరదాల మధ్య మిగతా 3 లో...

## పదోన్నతిపై డీసీఎంఎస్ మేనేజర్‌గా సత్యనారాయణ రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

1992 నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా సీనియర్ అసిస్టెంట్‌గా అకౌంట్ టెంట్‌గా అకౌంట్స్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్‌గా పదోన్నతిపై బిజినెస్ మేనేజర్‌గా పదోన్నతిపై అనంతపురం, సత్యసాయి జిల్లాల డీసీఎంఎస్ మేనేజర్‌గా సత్యనారాయణ రెడ్డి పదోన్నతి పొందాడు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. 33 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పని చేస్తున్నానన్నారు. అనంతపురంజిల్లా తాడిపత్రి మండలం, చుక్కలూరు, గ్రామంలో జన్మించినట్లు తెలిపారు. వ్యవసాయం కుటుంబం నుంచి వచ్చి డిసిఎంఎస్ మేనేజర్ అనంతపురం జిల్లా రైతు సోదరులకు రసాయన ఎరువులు పురుగు మందులు, వినియోగదారులకు సరసమైన ధరలకు అందిస్తున్నాము. డిసిఎంఎస్‌చైర్మన్ సహకారంతో సహకారశాఖధికారులతో, వ్యవసాయధికారులతో సంఘము సిబ్బందితో సమన్వయము చేసుకొని సంఘము అభివృద్ధికి కృషి చేస్తాను, అలాగే జిల్లా ప్రజలకు సేవ చేయడం నాఅదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

అనంతపురం డీసీఎంఎస్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన సత్యనారాయణ రెడ్డి ➤





వార్త జాతీయ దినపత్రిక 2026 సంవత్సరపు క్యాలెండర్ల లను బుధవారం వేరువేరుగా వివిధ ప్రాంతాల్లో ఆవిష్కరిస్తున్న అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తదితర నేతలు.. ఈ కార్యక్రమంలో వార్త అనంతపురం మేనేజర్ మధుసూదన్, బ్యూరో ఇన్చార్జి భోగేశ్వర్ రెడ్డి, ఏడియట్ ఇన్చార్జి శ్రీధర్ తదితర వార్త రిపోర్టర్ల బృందం పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 31-12-2025 PM 11:12 Page 1



## మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలకు రూ.12.27 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల కన్వీనర్ కాలువ సన్నన్న

**గుమ్మఘట్ట డిసెంబర్ 31 ప్రభాత వార్త**

అర్ధాంతరంగా ఆగిపోయిన గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.12.27 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వెనకబడ్డ తరగతుల సంక్షేమ శాఖ సంచాలకులు నిధులు మంజూరు చేస్తూ జిల్లా అధికారులకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ప్రయత్నిస్తూ వస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్ లో బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవితమ్మను గోనభావికి ఆహ్వానించి పాఠశాల పరిస్థితిని వివరించారు. 2016లో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల మంజూరు చేయగా... 2017 లో రూ.24కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.11.73 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు చేపట్టారు. అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గోనబావి ఆశ్రమ పాఠశాల నిర్మాణ పనులను పూర్తిగా ఆపించింది. ఐదేళ్ల పాలనలో నయా పైసా కూడా విడుదల చేయలేదు. దాంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిన నిర్మాణ పనులు పూర్తికి ఎమ్మెల్యే ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. మంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి పాఠశాల పరిస్థితిని తీసుకెళ్లారు. రేకుల షెడ్డులో పాఠశాల నిర్వహణ ఉందని, కనీస సౌకర్యాలు లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. భవన నిర్మాణాలకు అవసరమైన విధులు కేటాయించాలని విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు ముఖ్యమంత్రి, మంత్రి సానుకూలంగా స్పందించారు. గోనబావి ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధుల కేటాయింపుకు ఆదేశాలు ఇచ్చారు. దాంతో బీసీ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ ఈనెల 29న రూ.12.27 కోట్ల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల మంజూరు తో ఆద్ధాంతరంగా ఆగిన భవన నిర్మాణ పనులు త్వరలో పునః ప్రారంభం కానున్నాయి. నిధుల మంజూరులో వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తాజా అంచన వ్యయం రూ.35.73 కోట్లకు చేకూరిందని గుమ్మగట్ట మండల తెలుగుదేశం పార్టీ, మండలంలోని ప్రజలు తరుపున కాలువ సన్నన్న కృతజ్ఞతలు తెలియజేశారు

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్లపంపిణీ కార్యక్రమం

**కణేకల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త :**

మండలంలోని బుధవారం రోజున పెన్షన్ పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పెన్షన్లు ఒక రోజు ముందుగానే పంపిణీ చేసినట్లు లాలెప్ప, ఆనంద్ రాజులు తెలిపారు. జనవరి ఒకటో తేదీన సెలవు రోజు కాబట్టి ముందుగానేగ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను చెరువు సంఘం అధ్యక్షులు బిటీ, రమేష్,కార్యకర్తలు మరియు ఫస్ట్ వార్డ్ అల్తాఫ్ మరియు సచివాలయం సిబ్బంది కూడా అందరు కలిసి పెన్షనర్లకు పెన్షన్ పంపిణీ చేశారు. హనుమాపురం గ్రామంలో కూడా ప్రెసిడెంట్ జయ రామ చౌదరి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు, అనంతరం తెలుగుదేశం నాయకులైన లాలెప్ప ఆనంద్ రాజులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రైతుడిపో చాందు మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతులు, గ్రామస్తులు అందరూ దేవుడి దయతో మంచి పంటలు పండించి, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకరోజుముందుగానే ఇంటివద్దకు పింఛన్ల పంపిణీ



పెన్షన్లనుపంపిణీ చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

**శెట్టూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను (31122025)తేదీ బుధవారం మండలపరిధిలోని ములకలేడు గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యానగర్, అంబేద్కర్ నగర్, గోవింద్ నగర్, రంగయ్యపాళ్యం, బలపంపల్లి గ్రామాలలో లబ్ధిదారుల ఇండ్ల వద్దకు అధికారులుప్రజా ప్రతినిధులు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ లింగప్ప, సర్పంచ్ లక్ష్మి నాగరాజు, ఉపసర్పంచ్ ఆకుల ఎర్రిస్వామి డీలర్ నీరుగంటి భీమానాయక్ మాజీ ఉపసర్పంచ్ పెద్దమల్లప్ప మండల తెలుగు యువత అధ్యక్షులు టీజె. నరరసింహమూర్తి మల్లూరు బాబు జయన్న విద్యా కమిటీ చైర్మన్ దాసరి నరేష్ తలారి వాసులు పంపిణీ చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ...వృద్ధులు, వితంతువులు, వికలాంగులఅవసరాలను గుర్తించి జనవరి 01వ తేదీన ఇవ్వాల్సిన పెన్షన్ నుకూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే డిసెంబర్31వ తేదీన ఎన్టీఆర్ భరోసా భద్రతా పెంక్షన్లను అందజేసింది కావున గ్రామంలోని పెన్షన్ లబ్దిదారులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేసే ప్రతి పథకం ప్రజలకు చాలా అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేయడమైనది.

## సేంద్రీయ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి

**బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



సేంద్రీయ ఎరువులపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సేంద్రీయ వ్యవసాయం వల్ల పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడి వస్తుందని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శైలకుమారి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య రైతులకు వివరించారు. బుధవారం మండలంలోని రామాపురం గ్రామంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఓ ఓబిరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం పొలం వద్దకు వెళ్లి సేంద్రీయ పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో అధిక ధర పలుకుతోందన్నారు. మట్టి పరీక్షలు ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. ఎరువులు అధిక మోతాదులో వాడటం వల్ల పెట్టుబడి పెరగడంతో పాటు భూమి కలుషితం అవుతుందన్నారు. పంటమార్పిడి చేసుకోవడం ద్వారా చీడ పీడల ఉధృతి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు చిగిచెర్ల నాగార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ వ్యక్తి మృతి

**రొళ్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



విద్యుత్ షాక్ కు గురైన శిరీష్ రెడ్డి దృశ్యం

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన జీఎన్ పాల్యం లో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అలుపనపల్లి గ్రామానికి చెందిన శిరీష్ రెడ్డి (26) జీఎన్ పాల్యం వ్యవసాయ భూమిలో ట్రాన్స్ఫార్మర్ వద్ద కనెక్షన్ తీసుకొనే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే కిందపడి మరణించాడు. ఈ ఘటనపై మృత్యుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు.

## వార్త పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కంబదూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



వార్తాపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు మండలంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలండర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వాస్తవమైన సమాచారం చేరవేయడంలో వార్త పత్రిక కీలకంగా పనిచేస్తుందన్నారు.ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యలపై పత్రికలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. వార్త క్యాలెండర్ పాఠకులకు ఉపయోగకరంగా ఉండాలని వార్త పత్రిక మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఎమ్మెల్యే అమిలినేని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు వార్త విలేకరి నరేష్ పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ..

### మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి

**డి.హిరేహాళ్ డిసెంబరు 31 ప్రభాతవార్త**



పింఛన్లు పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీటీసీ మొండి



పింఛన్లు పంపిణీ చేస్తున్న మురడి ఎంపీటీసీ గంగాధర

ఒకరోజు ముందే వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులు తదితరులకు పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకి దక్కిందని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని గొడిసెలపల్లి, సోమలాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఎంపీటీసీ మొండి మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ రాజు అంగడి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులతో కలిసి పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. మురడి గ్రామంలో ఎంపీటీసీ గంగాధర గ్రామ తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. కాదలూరు గ్రామంలో తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతులు, గ్రామస్తులు అందరూ మంచి పంటలు పండించి, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.

## అనంతపాలధార పోస్టర్లు విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న పశు సంవర్ధక శాఖ వైద్య అధికారి కృష్ణమూర్తి

**వజ్రకరూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త**

శాస్త్రీయ పాడి పరిశ్రమలు ప్రోత్సహించి అధిక పాల ఉత్పత్తి జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనంత పాలధార కార్యక్రమం పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో పశువైద్యాధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7 8 తేదీలలో అనంతపురంలోని ఆకుతోటపల్లి గ్రామ శివాలయం దగ్గర జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అనంతపాలధార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అధిక పాల దిగుబడి కలిగిన ఆవులను గేదెలను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ పశుపోషణపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పోటీలలో భాగంగా ఒక రోజులో ఆవులు గేదల నుండి రెండుసార్లు 12 గంటల నిడివితో పాలు తీయడం జరుగుతుందన్నారు. పాలదిగుబడి, బరువు బట్టి న్యాయ నిర్ణేతలు నిర్ణయించిన మేరకు విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. పాల దిగుబడి కోసం పశువులకుఎటువంటి హార్మోన్లనుకానీ అనైతిక పద్ధతులను ఉపయోగించ కూడదన్నారు. పశువులకు కచ్చితంగా ట్యాగు కలిగి ఉండాలన్నారు. పాలధార కార్యక్రమంలో పాల్గొనే రైతులు వారి పేర్లు నమోదు కొరకు స్థానిక రైతు సేవా కేంద్రాలు,పశు వైద్యశాలలో సిబ్బందిని సంప్రదించాలన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతిగా 15వేల రూపాయాలు, ద్వితీయ బహుమతిగా 10వేలు, తృతీయ బహుమతి 5వేలు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జె.వి.ఓ బద్రు నాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుర్లగుండ గ్రామంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు

**బ్రహ్మ సముద్రం డిసెంబర్ 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుర్లగుండ గ్రామం నందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో ప్రజలకు పౌరహక్కుల పై అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తహసీల్దార్ సుమతి ప్రసంగిస్తూ సమాజంలో ప్రభుత్వం అనేక సేవలు అందిస్తు అస్పృశ్యత అంటారని తనం నేరమని సమాజంలో పౌరులందరూ సమానమని తెలియ చేశారు గ్రామాలయందు పిల్లలకు బాల్య వివాహాలు చేయడం నేరమనిప్రభుత్వం బాల్య వివాహాలు నిషిద్ధమని ఎన్నో సంస్కృతిక కార్య కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తూ న్న ఇంకను సమాజంలో మార్పు లేకుండా పోతుందని కావున పిల్లలను బాల్య వివాహాలు చేయకుండా బాగా చదివించి వారి కాళ్ళు పై నిలబడేలా తీర్చి దిద్దా లేనితెలియ చేశారు. ప్రతిఒక్క పౌరుడు సమాజములో మార్పుకు కృషిచేయడం ద్వారా గ్రామ లయందు కక్షలు కార్పణ్యాలులేకుండా సోదర భావంతో మెలగాలని మెలగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమ తి డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు ఈ ఆర్ఐ నాగిరెడ్డి ఐసీ డి ఎస్ సూపర్వైజర్ ఖాస్ని బి సోషల్ వెల్ఫేర్ వార్డెన్ శ్రీనివాసులు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

## మంచినీటి పథకం పైప్ లైన్ లీకేజీ తో తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త**



మంచినీటి పథకం పైప్ లైన్ లీకేజీ అవుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం నుండి నూతి మడుగుకు అమలు చేస్తున్న రక్షిత మంచినీటి పథకం పైప్ లైన్ రూరల్ మండల పరిధిలోని మంగళ కుంట రహదారి పక్కన లీకేజీ అవుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న మని వాపోతున్నారు వివరాల్లోకెళ్తే కళ్యాణదుర్గం నుంచి నూతిమడుగుకు వెళ్తున్న మంచినీటి పథకం మంగళ కుంట గ్రామానికి చెందిన ఎర్రి స్వామి పొలంలో వెళ్తుండగా అమర్చిన వాల్వ్ లీకేజీ నిరంతరాయంగా అవుతుండడంతో సాగుచేసిన వేరుశనగ పంట కు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు గత నాలుగు రోజులుగా లీకేజీ అవుతున్న నీరు పొలంలోనే నిల్వ ఉంటూ మొక్క ఎదుగుదలకు అడ్డంకిగా మారిందని తనకున్న నాలుగు ఎకరాల పొలంలో సాగు చేసిన వేరుశనగ పంట విత్తనం మొలకెత్తి మొక్క దశలో ఉందని లీకేజీనీరు నిల్వఉండటంతో మొక్క ఎదుగుదల లేక కుళ్ళిపోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు ఎలాంటిస్పందన చూపించక పోవడంతో తాము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని పెట్టుబడులు చుక్కలను అంటుతున్న ఈ కాలంలో ఉన్న పంటను కాపాడలేకపోతున్నట్లు ఆయన తన బాధను వెలిబుచ్చారు సంబంధిత అధికారులు తగిన చొరవచూపి రైతులను ఆదుకోవాలని తాగునీటి పథకం పైప్ లైన్ వాల్వ్ ను సరిచేసి రైతులకు నష్టం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## యన్ సి సి సర్టిఫికెట్ల పంపిణీ

**బ్రహ్మ సముద్రం డిసెంబర్ 31 ప్రభాతవార్త**



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో నీ బి.అర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు విద్యార్థులకు జాతీయ క్యాడెట్ కార్ప్స్ యన్ సి సి సర్టిఫికెట్ల కార్య క్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో 100మంది విద్యార్థులకు పైగా పాల్గొనడం జరిగింది25 మంది విద్యార్థులకు వారియొక్కఅంకితభావం క్రమశిక్షణ సేవలకు సర్టిఫికెట్లను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంనకు ప్రధాన అతిథులుగా మండల విద్యాధికారులు ఓభులపతి. కృష్ణానాయక్, ప్రిన్సిపాల్ శ్రీమతి షీలా సౌజన్య.యన్‌సిసి స్టాఫ్ రవీంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపల్ మంజుల,యన్సీసీ అధికారి ఎయన్ ఓఅర్ సంగీత శశికళ, వీర్ల ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల ప్రధానం నిర్వహించడం జరిగింది వీరిలో మొదటి ర్యాంకర్లు పిగౌరీ.పి.అహల్య.యం దీక్ష.బి.ద్రాక్షయినికి, ఎక్కువశాతం మార్కులో పొందగలిగారు.రెండు సంవత్సరాల శిక్షణ అనంతరం వీరికి సర్టిఫికెట్లు పంపించేయడం జరుగుతుంది. ఈ సర్టిఫికెట్స్ ద్వారా విద్యార్థులకు.నీట్.జేఈఈ.ఐ ఐ టి.పాలిటెక్నిక్.మొదలగు ఉన్నత చదువులకు ఉపయోగ పడగలవు.ఈసందర్భంగా మండల విద్యాధికారి ఓబుల పతి విద్యార్థులకు అభినందనలు తెలియ చేస్తూ పాఠశాలల యందు విద్యార్థులు క్రమశిక్షణ తో విద్య నభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థుల పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో డ్రైవర్ మృతి

### కోడుమూరు సమీపంలో సర్వీస్ బస్సు ప్రమాదం

### తీవ్రంగా గాయపడిన డ్రైవర్ టీవీ శ్రీనివాసులు మృతి

### మంచు కాలంలో అప్రమత్తత అవసరమంటున్న సహచరులు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**








డ్రైవర్ శ్రీనివాసులు (ఫైల్ ఫోటో) ,ప్రమాదానికి గురైన బస్సు దృశ్యం

కళ్యాణదుర్గం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న సర్వీస్ బస్సు కోడుమూరు దాటి సుమారు ఐదుకిలోమీటర్ల దూరంలో శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో బస్సు డ్రైవర్ టి.వి. శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో జరిగినట్లు సమాచారం. గాయపడిన శ్రీనివాసులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఆయన మృతి చెందినట్లు వైద్యులుతెలిపారు. ఈఘటనతో రవాణా శాఖలో విషాదఛాయలు అలుముకున్నాయి. సహృదయుడిగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించే డ్రైవర్‌గా శ్రీనివాసులకు మంచిపేరు ఉందని సహచరులు గుర్తుచేసుకున్నారు. మంచుకాలంలో వాహనాలునడిపేటప్పుడు అత్యంతజాగ్రత్తలు తీసుకోవాలని, నియంత్రితవేగంతో ప్రయాణించాల్సిన అవసరంఉందని డ్రైవర్ల అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతంకాకుండా అప్రమత్తత అవసరమని సూచిస్తున్నారు. మృతుడి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని పలువురు సంతాపం తెలిపారు.

## విశ్రాంత వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు నూతన సంబరాలు



**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

వ్యవసాయ శాఖలో పని చేస్తూ పదవి విరమణ అయ్యి 10సం పైబడిన కర్నూల్ జిల్లా వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా నూతన సంవత్సర ముందస్తుగా వేడుకలను జరుపుకోవడానికి కర్నూల్ నగరంలో ఉన్న ఉద్యోగ కాలనీలో వ్యవసాయ శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ ఎల్. సి. రామారావు గృహం వేదికగా మారింది. అందులో భాగంగా మంగళవారం అనంత, కడప జిల్లా వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగులు వెంకటేశ్వర్లు, పి. సుబ్బారెడ్డి, కృష్ణ స్వామి, వరదరాజులు, నాగరాజు, నారాయణ తెచ్చిన కేకును ఎల్ సి రామారావు దంపతులు కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నూతన సంవత్సర ముందస్తు వేడుకలను ఆనవాయితీగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎక్కడో ఒకచోట ఒకరిద్దరితో కలవడం జరుగుతుంది కానీ ఇటువంటి సమయంలో దాదాపు పది మంది పైగా ఉద్యోగులు రావడం విశేషం అన్నారు. 30 ఏళ్లు పై గా శాఖలో పనిచేసి విశ్రాంతి ఉద్యోగులుగా కలవడం చూస్తుంటే ఇప్పటికీ మా కాలేజీ మిత్రులతో కలిసిన అనుభూతి కలుగుతుందన్నారు. ఒక్కొక్కరి ఆరోగ్య విషయాలు ఇతర విషయాలపై సూచనలు సలహాలు తీసుకోవడానికి మాకు ఇదొక వేదికగా మారినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

### -నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త**



నూతన సంవత్సరం 2026లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి సంవృద్ధిగా పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని, రైతులు పండించిన పంటలకు మంచి గిట్టుబాటు ధర వచ్చి ఆర్థికంగా కలిసి రావాలన్నారు. నూతన సంవత్సరంలో కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు.

## యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించిన డీఈఓ



యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీఈఓ క్రిష్టప్ప, యూటీఎఫ్ నాయకులు

**ధర్మవరంటౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సత్యసాయిజిల్లా ఆధ్వర్యంలో బుధవారం 2026 నూతన క్యాలెండర్, డైరీ, స్టిక్కర్లను ధర్మవరంలోని ఉప విద్యాశాఖ అదికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అదికారి క్రిష్ణప్ప ఆవిష్కరించారు.అనంతరం డీఈఓ మాట్లాడుతూ.. యూటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కార విషయాలే కాకుండా సామాజిక దృక్పథంతో సమాజ సేవలో ఎన్నోకార్యక్రమాలు చేపడుతుందన్నారు.. ఆందులో భాగంగా కరోన సమయంలో ప్రజలకు ఆహార వస్తువులు అందజేయడం, వెంటిలేషన్ సౌకర్యాలు కల్పించడం, పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్ నాయక్, కొత్తచెరువు ఎంఈఓ జయచంద్ర.యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రామకృష్ణనాయక్,జిల్లా అమరనారాయణరెడ్డి, కార్యదర్శి కౌన్సిలర్మిరివరకుమారి, సీపీఎస్ సభ్కమిటి కన్వీనర్ బిల్లేరామాంజినేయులు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు జింకా హరికృష్ణ, ధర్మవరం పట్టణ ప్రధానకార్యదర్శి రామాంజినేయులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయు ఉల, వెంకటకిశోర్ తదితరులు పాల్గొన్నారు..

## బ్రిడ్జి 2025 సదస్సులో గేట్స్ కళాశాలకు గౌరవ పురస్కారం

**గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



అభినందిస్తున్న దృశ్యం

విజయవాడలో జరిగిన బ్రిడ్జి 2025 సదస్సులో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ఎంట్రప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం గాను ప్రత్యేక గౌరవ పురస్కారాన్ని ప్రకటించారు. ఇటీవల ఐసిటి అకాడమీలో కలిసి సిఎన్‌టి ఎంట్రాప్రిన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మరియు ఐబీఎం స్కిల్స్ బిల్డ్ సహకారంతో విద్యార్థులకు చేపట్టిన శిక్షణ కార్యక్రమాలకు గాను ఈ పురస్కారాన్ని ప్రకటించారు. జెఎన్‌టియు కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రసాద్, ఐసిటీ అకాడమీ సీఈఓ శ్రీకాంత్‌లు బుధవారం కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలకరస్పాండెంట్ వికె పద్మావతి మాట్లాడుతూ విద్యాసంస్థల సహకారాన్ని బలోపేతం చేసేవిధంగా, విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించేందుకు ఇచ్చిన శిక్షణ పట్ల ఆమె అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో స్నేహాన్ని పెంచేందుకే...బిటెక్ ఫ్రెషర్స్ విద్యార్థులకు స్వాగతం

### -బెస్ట్ యూనివర్సిటీలో 2025 వైబ్రేట్ ఉత్కర్ష్ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**గోరంట్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో బుధవారం బిటెక్ బ్యాచ్ విద్యార్థుల రెండు రోజుల స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025 వైబ్రేట్ ఉత్కర్ష్ ఫ్రెషర్స్ ఈవెంట్ కార్యక్రమాల సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ (సీట్) తన బిటెక్ కొత్త బ్యాచ్ రెండు రోజుల కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల స్నేహాన్ని పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని, క్రమశిక్షణతో పాటు విద్యార్థుల సమగ్ర వృద్ధి ముఖ్యమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలు మరియు రాంప్‌వాక్ పోటీల్లో పాల్గొన్న విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కలేకుర్తి గ్రామంలో సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమం

**కనేకల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త**



కనేకల్ మండలం కలేకుర్తి గ్రామం లోని ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే సందర్భంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పించిన హక్కులు, వారు పొందవలసిన న్యాయపరమైన మరియు సామాజిక హక్కులపై ప్రజలకు వివరించారు.ఎస్సీ కాలనీలో నివసించే ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. హక్కులపై అవగాహన కలిగి ఉండడం ద్వారా అన్యాయాలను ఎదుర్కొని న్యాయం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కనేకల్ డిప్యూటీ తహశీల్దార్, కనేకల్ పోలీస్ శాఖ వారు, కలేకుర్తి గ్రామ రెవెన్యూ అధికారులు, ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

03ATP31_03ATP31.qxd 01-01-2026 AM 12:03 Page 1



## మాంటిస్సోరిలో న్యూ ఇయర్ వేడుకలు



న్యూ ఇయర్ వేడుకలను జరుపుకుంటున్న విద్యార్థులు ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగర్, గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని పాఠశాలల ప్రాంగణాలను రంగురంగు బెలూన్లతో అలం కరించారు. నర్సరీ చిన్నారులు తమ తల్లిదండ్రుల కోసం స్వహస్తాలతో గ్రీటిం గ్ కార్డులు తయారు చేసిన వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలతో అందించారు. అనంతరం చిన్నారులు కేక్‌ను కోసి ఆటపాటలతో సందడి చేశా రు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సి.సూ ర్యనారాయణరెడ్డి, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ కె.పద్మా వతి, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్‌లో న్యూ ఇయర్స్ ఈవ్ సెలబ్రేషన్స్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో ముందస్తుగా బుధవారం కొత్త సంవత్సరపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పిల్లలందరితో తమ డైరీలో న్యూ ఇయర్ రిజల్యూషన్ రాయించి, విద్యార్థులలో ఉన్న చెడు అలవాట్లు తొలగి నూతన సంవత్సరంలో ఆరోగ్యంగా ఉంటూ ఉత్సాహంగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని పాఠశాల యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా విద్యార్థులకు కేక్, స్వీట్స్ పంచి పెట్టి ఈ కార్యక్రమాన్ని సంతోషంగా ముగించారు.

## ఎస్ఎస్‌బిఎన్‌లో రంగవల్లుల పోటీలు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో డబ్ల్యూఈసి (ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్), ఎన్ఎస్ఎస్, కళాశాల సాంస్కృతిక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రంగవల్లి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ సి.సరితతోపాపటు, ప్రభుత్వ కళాశాల స్టాటిస్టిక్స్ అధ్యాపకురాలు డా.జి.దేవసేన, ఎస్ఎస్‌బిఎన్ కెమిస్ట్రీ విశ్రాంత అధ్యాపకురాలు డా.ఎం. మధుస్మిత, జడ్జిలుగా వ్యవహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కళాశాల సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ పాల్గొన్నా రు. విద్యార్థులు వేసిన రంగవల్లు లు పరిశీలించి గెలుపొందిన వారికి బహు మతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఒఇ కె.దేవకిమణి, డబ్ల్యూ ఈసి కన్వీనర్ డా.ఆర్.మాధవి, కె.పుణ్యవతి, కె.భార్గవి, (ఎన్ఎస్ఎస్ పిఒ), అధ్యాపకురాల్లు శ్రీదేవి, డా.వి. సుకన్య, బి.మాలతి, ఎం.జైనుబేగం, జి.రే ష్మా, మానస, శాంత కుమారి, సుబహాన్ బి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకల్లో కరెంట్ షాక్ తో వ్యక్తీ మృతి?


మృతదేహం వద్ద బంధువుల ఆక్రందన

అనంతపురం, డిసెంబర్ 31, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లాలో నూతన సంవత్సరం వేడుకల్లో అపశ్రుత చోటు చేసుకున్నట్లు తెలిసింది. అనంతపురం శివారు లో జాతీయ రహదారి పక్కన హార్మోనిసిటిలో బుధవారం రాత్రి న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .. ఈ సందర్భం గా అక్క డకరెంట్ షాక్ కొట్టి ఒక వ్యక్తి చనిపోయిన్ట్లు తెలిసింది. మృతదేహంతో బాధితులు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగినట్లు సమాచారం. అక్క డపరిస్థితి ఉద్రిక్తంగా మారినట్లు తెలిసింది.

## బహిరంగంగా చక్కర వేలం పాట


గూగూడు ఈవో సాకేతపురం శోభ

నార్పల, డిసెంబర్ 31, ప్రభాతవార్త మండల కేంద్రంలోని గూగూడు గ్రామంలో తెలిసిన శ్రీ గూగుడు కుల్లాయి స్వామి దేవస్థానం ఈవో సాకేతపురం శోభ చక్కెర, టెంకాయలు,పూజ సామాగ్రి అమ్ముకొను మరియు సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చు హక్కును 03 01 2026 న అనగా శనివారం ఒక సంవత్సరమునకు బహిరంగంగా వేలం వేస్తామని బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో సాకేతపు రం శోభ మాట్లాడుతూ హిందూ ధర్మాదాయ దేవాదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లో బడి కార్యనిర్వహ అధికారి చేత వేలం జరపబడు తుందన్నారు. వేలంలో పాల్గొనే ప్రతి పాటదారుడు ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. మరియు ముందుగా 50వేల రూపాయలు చెల్లించి పాట పాడాలన్నారు. వేలంపాటను ఏ కారణము తెలుపకనే నిలుపుదల చేసేకి లేదా వాయిదా వేసే కి కార్యనిర్వాహణాధికారికి పూర్తి హక్కు ఉంటుందన్నారు.


## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆకుల విజయ్ కుమార్ బాబు


ఆకుల బాబు

నార్పల డిసెంబర్ 31, ప్రభాతవార్త

నార్పల మండల ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ( ఆకుల బాబు) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం నుండి నార్పల మండల ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సం తోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ ప్రశాంతంగా జీవించాలని ఆకాం క్షించారు.

## వార్త నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్.


వార్త నూతన క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :

అనంత డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. ఎం అల్తాఫ్ అలీ ఖాన్ బుధవారం తన చాంబర్ లో కార్యాలయ సిబ్బందితో కలిసి వార్త నూతన సంవత్సర క్యాలెండర్,నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ను తన కార్యాలయంలో సిబ్బందితో కలిసి నేను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ప్రజలందరికీ మెచ్చే విధంగా ఎంతో అద్భుతంగా డిజైన్ చేసి ప్రజలకు, పాఠకులకు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధిత రిపోర్టర్లు అందించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సాయి లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ లావణ్య, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఏ ఈ ఓ మురళీకృష్ణ, డీటీఎం అనురాధ, షా ష తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో మొట్టమొదటి ఏఐ ఆధారిత ఎంఆర్ఐ స్కాన్ ప్రారంభం

### - ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కిమ్స్ సవీర హాస్పిటల్ సేవలు


స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

కిమ్స్ సవీర హాస్పిటల్ ఎప్పటికప్పుడు ఆధునిక వైద్య సేవలు అందించడంలో ముందుంటుందని జిల్లా వైద్యాధికారి డా.ఈ.బి.దేవి అన్నారు. బుధవారం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏఐ పవర్డ్ ఎంఆర్ఐ స్కాన్‌ను ఆమె అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.ఈ.బి.దేవి మాట్లాడుతూ.. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడంలో ఈ ఏఐ ఎంఆర్ఐ స్కాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సిస్టమ్ ద్వారా మరింత స్పష్టమైన, అధిక క్లారిటీ కలిగిన ఇమేజెస్ లభిస్తాయని, దీంతో వ్యాధి నిర్ధారణ సులభతరం అవుతుందని వివరించారు. అనంతపురం –హిందుపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ టి.సి. వరుణ్ మాట్లాడుతూ.. ఏఐ ఆధారిత ఆధునిక వైద్య సాంకేతికత అనంతపురం జిల్లాకు రావడం గర్వించదగిన విషయమని అన్నారు. అనంతరం రేడియాలజీ విభాగానికి చెందిన వైద్యులు డా.వి.వి.శ్రీకృష్ణ, డా. వై. మధు మాధవ్, డా.టి.హరీష్, డా.సి.దీపా మాట్లాడుతూ..ఈ1.5 టెస్లా ఎంఆర్ఐ సిస్టమ్ 60 సెం.మీ ఫ్లేర్డ్ బోర్‌తో రూపొందించబడిందని తెలిపారు. ఇది రోగులకు అధిక సౌకర్యాన్ని అందించడంతో పాటు, తక్కువ సమయంలో ఎక్కువ స్కాన్లు నిర్వహించే సామర్థం కలిగి ఉందన్నారు. 24/7 అన్ని రకాల ఎంఆర్ఐ స్కానింగ్ అందుబాటులో ఉంటాయని వివరించారు. అలాగే ఒక్క క్లిక్ ఏఐ పోస్ట్‌ప్రాసెసింగ్ ద్వారా ఖచ్చితమైన, స్పష్టమైన ఫలితాలు లభిస్తాయని వివరించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కిమ్స్ సవీర హాస్పిట ల్ ఎండీ ఎస్.వి.కిషోర్ రెడ్డి, సీఈఓ పి.ఎస్. ప్రసాద్, సీఓఓ సిద్ధారెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా.అబిబ్ రాజాలు మాట్లాడుతూ.. ఏఐ ఆధారిత ఎంఆర్ఐ ద్వారా కార్డియాక్ ఎంఆర్ఐ, బ్రెస్ట్ ఎంఆర్ఐ వంటి అత్యాధునిక పరీక్షలు కేవలం కిమ్స్ సవీర హాస్పిటల్‌లో మాత్రమే సాధ్యమని తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించమని ఉద్యమాలు చేస్తే...

### - విద్యార్థి యువజన నాయకులపైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా..?



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టినవి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎత్తేస్తానని హామీ ఇచ్చి నేడు ఉద్యమాల పాత కేసులు తోడి విద్యార్థి నాయకులపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా అని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుందని పెద్ద ఎత్తున నినదిస్తూ విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై ఓపెన్ చేసిన రౌడీషీట్‌ను ఓపెన్ చేయడం ఏంటని వెంటనే దానిని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ..ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్ల ముఖ్యమంత్రి పైన పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి వారి పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా ఐజిగారు అంటూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ప్రశ్నించారు. విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వ హిస్తున్న టువంటి ఏఐఎస్ ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులుతో డి నేడు విశాఖ పట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండించారు. ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులు మంజునాథ్, ఏఐవైఎఫ్ నగర్ అధ్యక్షులు ఆనంద్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు సమీర్ సాయి, సురేంద్ర, రాకేష్, రియాజ్ సన్నీ, తేజ, కార్తీక్, ఉదయ్, ఎర్రిస్వామి, అజయ్, బన్నీ, సోహియల్, యశ్వంత్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి - ఉద్యోగాల కాలపట్టిక ఎక్కడ? ప్రభుత్వం సమాధానం చెప్పాలి


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నిరుద్యోగ భృతి – ఉద్యోగాల కాలపట్టిక ఎక్క? ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిపిఐ నాయకుఉలు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వైఎస్ కావలి కోటేష్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను మోసం చేయడానికి భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘోషణా పత్రంలో స్పష్టంగా పేర్కొన్నట్లుగా నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి అందిస్తామని, ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన ఉద్యోగాల కాలపట్టిక విడుదల చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున నిరు ద్యోగ యువత, హాజరై సమ స్యలు, పరిష్కార మార్గాలను చర్చించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సు నిరుద్యోగుల హక్కుల సాధనకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, నగర నాయకులు సురేంద్ర బా బు, ఉదయ్, బండారు తేజ, నంద, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు నూతన సంబరాలు


సంబరాలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

వ్యవసాయ శాఖలో పని చేస్తూ పదవి విరమణ అయ్యి 10సం పైబడిన కర్నూల్ జిల్లా వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా నూతన సంవత్సర ముందస్తుగా వేడుకలను జరుపుకు న్నారు. దీనికి కర్నూల్ నగరంలో ఉన్న ఉద్యోగ కాలనీలో వ్యవసాయ శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ ఎల్.సి.రామారావు గృహం వేదికగా మారింది. అందులో భాగంగా అనంత, కడప జిల్లా వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యో గులు వెంకటేశ్వర్లు, పి.సుబ్బారెడ్డి, కృష్ణ స్వామి, వరదరాజులు, నాగరాజు, నారాయణ తెచ్చిన కేకును ఎల్‌సి రామారావు దంపతులు కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం నూతన సంవత్సర ముందస్తు వేడుకలను ఆనవాయితీగా జరుపుకోవడం ఎంతో ఆ నందంగా ఉందన్నారు. ఎక్కడో ఒకచోట ఒకరిద్దరితో కలవడం జరుగుతుంది కానీ ఇటువంటి సమయంలో దాదాపు పది మం ది పైగా ఉద్యోగులు రావడం వి శేషం అన్నారు. 30 ఏళ్లు పైగా శాఖ లో పనిచేసి విశ్రాంతి ఉద్యోగులుగా కలవడం చూస్తుంటే ఇప్పటికీ మా కాలేజీ మిత్రులతో కలిసిన అనుభూతి కలు గుతుందన్నారు. ఒక్కొక్కరి ఆరోగ్య విషయాలు ఇతర విషయాలపై సూచనలు సలహాలు తీసుకోవడానికి మాకు ఇదొక వేదికగా మారినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## వైఎస్ఆర్సిపి ఫ్లెక్సీలు సించే నీచ సంస్కృతి టిడిపి మానుకోవాలి

### - .వైస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి

అనంతపురం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

వైఎస్ఆర్సిపి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు సించే నీచ సంస్కృతిని టిడిపి నాయకులు మానుకోవాలని వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలో బుధవారం అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ పింఛన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు అయ్యారు. పింఛన్లు పంపిణీ చేసి తిరిగి వెళ్లే సమయంలో ఆ పార్టీ నాయకులు కొంతమంది రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడైన అనంత వెంకట్రామిరెడ్డి ఫ్లెక్సీలు చూసి ఎమ్మెల్యే ఓర్వలేక తన అనుచరులతో ఫ్లెక్సీల ఫ్రేములు విరగగొట్టి, ఫ్లెక్సీలను చింపేసిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా సాదిక్ వలి మాట్లాడుతూ పంచాయతీలో మేము గత 20 సంవత్సరాల నుండి రాజకీయాలు చేస్తు ప్రజలకు అనేక సేవ లు చేస్తున్న వాటిని మేము ఫ్లెక్సీలు గా ఏర్పాటు చేసి ఆ ఫ్లెక్సీలను కట్టడం జరుగుతుంది అని, గత 20 సంవత్సరాలుగా పంచాయతీలో మేము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎవ్వరుమా ఇంతవరకు చింపలేదని మేము రాజకీయపరంగా అభివృద్ధి పనులు చేసినాము మరియు ప్రజలకు సేవ చేస్తున్నాం కానీ మేము ఎవరు ఫ్లెక్సీలు జోలికి వెళ్ళలేదని మేము కేవలం అభివృద్ధి,సేవ కార్యక్రమాలు చేస్తున్నాము తప్ప మేము ఎప్పుడు రాజకీయంగా మరొకరిని ఇబ్బంది పెట్టలేదని కానీ నేడు అంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ అనుచరుల చేత ఫ్లెక్సీలు చింపేయడం చాలా ఘోరం ఇది రాజకీయాలకు తగదు ఏమైనా పార్టీ పరంగా ప్రజలలో మెప్పు తెచ్చుకోవాలి కానీ ఫ్లెక్సీలు చింపితే పార్టీకి మంచి పేరు వస్తుందనేది ఇది మంచి పద్ధతి కాదని ఈ పద్ధతులు మానుకుంటే అందరికీ మంచిదని లేనిపక్షంలో ఇప్పుడు మీ టైం నడుస్తుంది, మాకు ఒక్కరోజు టైం వస్తుందని అప్పుడు మేము ఏమి మాకు తెలుసు అని ఆయన హెచ్చరించారు.

## సనాతన ధర్మం విఘాతకులుగా మారిన కూటమి నేతలు

### - కూటమి పాలనలో హిందూ దేవాలయాలకు రక్షణ కరువు

### - వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జ్వాలాపురం శ్రీకాంత్


మాట్లాడుతున్న జ్వాలాపురం శ్రీకాంత్

అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి నేతలు సనాతన ధర్మం ముసుగులో సనాతన ధర్మం విఘాతకులుగా మారారని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జ్వాలాపురం శ్రీకాంత్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్రాక్షారామంలో విగ్రహ ధ్వంసం జరగడం దురదృష్ట కరమన్నారు. దక్షిణ కాశీగా శివక్షేత్రంగా ప్రాచుర్యం పొందిన ద్రాక్షారామంలో దేవాలయానికే కూటమి పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆయన మండి పడ్డారు. చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా హిందూ దేవాలయాలకు రక్షణ లేకపోవడమే కాకుండా అనేక ఘటనలు చోటు చేసుకుంటూ ఉంటాయన్నారు. చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యం వల్లే గతంలో పుష్కరాల సమయంలో తొక్కిసలాట చోటు చేసుకోవడం, గత ఏడాది ముక్కోటి ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి భక్తులు చనిపోవడం, సింహాచలంలో నాసిరకం గోడ కూలి భక్తులు చనిపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అదే విధంగా విజయవాడలో 40 దేవాలయాలను గతంలో టిడిపి పాలనలో కూల్చి వేయగా తిరిగి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వాటి పున:నిర్మా ణం చేసి సంప్రోక్షణ చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చాన్నారు. అలాంటి నేతలు జగన్ మోహన్‌రెడ్డిని విమర్శిస్తూ ఉంటారన్నారు. అదే విధంగా తిరుమల లడ్డు అంశాన్ని లేవనెత్తి దేవాలయాల మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ నేడు ద్రాక్షారామం దేవాల యం ధ్వంసం ఘటనలో ఏ దేవాల యం మెట్లు కడుగుతారని ఆయన ప్రశ్నించారు. సనాతన వాదిని అని చెప్పుకునే పవన్ కళ్యాణ్, ప్రశ్నిస్తానని చెప్పుకునే పవన్ కళ్యాణ్ తాను కూటమి అరాచకాలను ప్రశ్నిస్తే పదవి పోతుందన్న భయంలో ఉన్నట్లు ఉన్నారన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు హిందూ దేవాలయాల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల పట్ల కూటమి నేతలు అవలంభిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో సరైన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## పరిపాలన దక్షతకు.. నిలువెత్తు దర్పణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

( మొదటి పేజీ తరువాయి ) పాలన కొనసాగించారన్నారు. పరదాల ప్రభుత్వానికి ప్రజల మధ్య పాలన సాగిస్తున్న చంద్రబాబుకు మద్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రతి నెలా దశల వారీగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్న విషయాన్ని జగన్, ఆ పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. జగన్ అపద్దాలు పదేపదే ప్రచారం చేస్తున్నారని, తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలకు అర్థమయ్యే విధంగా చేస్తున్నామన్నారు. వైసిపి నాయకులు మాత్రం పదేపదే అపద్దాలు ప్రచారం చేస్తూ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారని, వారి కుటుంబ సభ్యులను భయపెట్టడం, వారిని బ్లాక్‌మెయిల్ చేసి వారిని చంపడం, వారి ఆలోచన విధానానికి నిదర్శనం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి మత్తులో ముంచి ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ఇందుకు భిన్నంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి వచ్చాయంటే ముఖ్యమంత్రి పాలన దక్షతకు నిదర్శనం అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్ర్య సమరయోధుల పేర్లతో పథకాలు ప్రవేశ పెడితే జగన్ ప్రభుత్వంలో వారి పార్టీ రంగులు వేసుకుని నాడు–నేడు కార్యక్రమాలు చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇప్పటికైనా అపద్దాలు మానుకోవాలని జగన్‌కు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కిరన్‌కుమార్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భానను, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్‌లో అనధికార సభ్యులకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ పిసిఆర్/పిఓఎ యాక్ట్‌లో అనధికార సభ్యులను నియమించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్సీ/ఎస్టీ/బిసి/ఓసి/మైనార్టీ కులాలకు చెందిన నాయకులు, బిసి/ఓసి/మైనార్టీ అనధికార సభ్యులుగా దరఖాస్తు చేసుకొనువారు ఈ నెల 1 నుంచి 12వ తేది వరకు పెన్నార్‌భవన్‌లోల అందుబాటులో ఉండే అర్జీలను స్వీకరించి దరదఖాస్తు చేసుకోవాలని డిడి కుష్బుకొఠారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఈ ఏడాది గతం కంటే మిన్నగా ఉండాలని ఆశిస్తూ

### - రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వైకుంఠం ప్రభాకర్ చౌదరి


కేక్‌ను కట్ చేస్తున్న ప్రభాకర్ చౌదరి

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్తబ్యూరో

నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అడ్వాన్స్ న్యూ ఇయర్ కేక్‌ని కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపిం చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ... ప్రజలందరికీ గతం కంటే మిన్నగా సుఖ సంతోషాలతో నూతన సంవత్సరంలో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా అనంతపురం నగర ప్రజలు 2025 సంవత్సరం కంటే మిన్నగా 2026 సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవర్ల మురళి, నటేష్ చౌదరి, దాసరి శ్రీధర్, కమ్మూరు నాగరాజు, శేఖర్ నాయుడు, సిరిశాల రాంబాబు, వడ్డే మురళి తదితరులు పాల్గొన్నారు.

## పూలనాగరాజు, శ్రీధర్ చౌదరిని సన్మానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు


పూల నాగరాజు, శ్రీధర్‌చౌదరిలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్తబ్యూరో

అనంతపురంలో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఇంటికి అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి వెళ్లారు.. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం డైరీలు, క్యాలెండర్ ఇచ్చి పట్టు వస్త్రాలతో ఎమ్మెస్ రాజు ఘనంగా సన్మానించారు.

## లానేస్తం అందుబాటులోకి తీసుకురావాలి

### - అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సి.హనుమన్న

మాట్లాడుతున్న సి.హనుమన్న

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

లా నేస్తం పథకం అందు బాటులోకి తీసుకొచ్చి జూని యర్ న్యాయవాదులకు న్యాయం చేయాలని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సి.హనుమన్న ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భ ంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒకటిన్నర సంవత్స రంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నికలకు ముందు లా నేస్తం పథకాన్ని కొనసాగించడంతోపాటు రూ.5000 కాకుండా రూ.10000లతో కూడిన పథకము అమలు చేసి జూనియర్ న్యాయవాదు లకు అండగా ఉంటామని హామీ ఇచ్చి ఎన్నిక జరిగే అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఆ పథకాన్ని అమలు చేయనందున పలు దఫాలుగా పలురూపాలలో లానేస్తం పథకాన్ని అమలు కొరకు రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు రిప్రెజెంటేషన్‌లు అందిస్తూనే ఉన్నామన్నారు. కానీ ఈ నెల 30వ తారీఖున చైతన్య రథం అనే పత్రికలో 2025 వరకు దిగ్విజయంగా అమలు చేసిన పథకాలు అని వ్రాసి అందులో 18వ సంఖ్యగల దానిలో లా నేస్తం పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించడాన్ని నిన్నటి రోజు ఖండించాం అన్నారు. కానీ ఈరోజు ప్రముఖ దినపత్రిక రాష్ట్ర పత్రికలో దిగ్విజయంగా అమలు చేస్తున్న కూటమి పథకాలు అని రాసి అందులో లానేస్తం అనే పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించుకోవడం చాలా దురదృష్టకర సంఘటన అన్నారు. కావున ఆ రెండు పత్రికలు వారు రాసినటువంటి ఆ యొక్క వార్తను సవరణ వార్త ప్రచూరించాలని తెలియపరుస్తూ లేనిపక్షంలో వారిపై చట్ట ప్రకారం పోరాటం చేయవలసి వస్తుందని లేని వార్తను ఉన్నట్లు రాసి జూనియర్ల మనోభావాలు దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అని కూడా ఈ మీడియా ప్రకటన ద్వారా ఖండించడమైనది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సి.హనుమన్నతో పాటుఆర్. బాలాజీ నాయక్ ఉపాధ్యక్షులు, ఎం కృష్ణప్ప ప్రధాన కార్యదర్శి, జూనియర్ న్యాయవాదులు యం.దిలీప్ కుమార్, పి.లక్ష్మీనారాయణ, జె.శ్రీకాంత్, కె.బాబయ్య తదితరులు హాజరయ్యారు.

## అనంతకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పిన వంకదారు వెంకటకృష్ణ


అనంత వెంకటరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వంకదారు వెంకటకృష్ణ

అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి బుధవారం ఆయన స్వగృహంలో శాలువాను కప్పి పూల బొకేని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ జిల్లా ప్రెసిడెంట్ వంకదారు వెంకటకృష్ణ అందజేశారు. అందరికంటే ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు వంకదారు తెలిపారు. అనంత వెంకటరామిరెడ్డికి అనంతపురం జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ వంకదారు వెంకటకృష్ణ, వైసీపీ మైనార్టీ నాయకులు షేక్ ముక్తియార్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## చిన్న జలాలపురంలో పింఛన్ల పంపిణీ


పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబబర్ 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో బుధవారం టిడిపి యూత్ నాయకుడు చిన్న జలాలపురం సుధాకర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అక్కులప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబబర్ 31 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, కూటమి పార్టీ నాయకులకు టిడిపి నాయకులకలు, కార్యకర్తలకు అందరికీ శింగనమల ఎ మ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 2025 సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను వదిలివేసి 2026లో నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరు కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్తత సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని ఆమె కోరుకున్నారు. నూతన సంవత్సరంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వార్త తెలుగు దిన పత్రిక 2026 సంవత్సర క్యాలెండర్‌ను వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఆయన క్యాంపు కార్యాలయంలో వార్త బ్యూరో ఇన్‌చార్జ్ భోగేశ్వర్‌రెడ్డి, బ్రాంచి మేనేజర్ మధు, అడ్వటైజ్‌మెంట్ ఇన్‌చార్జ్ శ్రీధర్‌లతో కలిసి క్యాలెండర్లను ఆవిష్కరించి శుభాకాంక్షలను తెలియజేశారు. వార్త కుటుంబ సభ్యులతోపాటు జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, వైసిపి జిల్లాల యాక్టివిటీ కార్యదర్శి వంకదారు వెంకట కృష్ణ, వైసిపి నేతలు దామోదర్‌రెడ్డి, ముక్తియార్, రెడ్డి సంఘం నేతలు బైయపరెడ్డి, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారది వార్త

### - నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజా గలాన్ని వినిపిస్తున్న వార్త - వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వార్త జాతీయ తెలుగు దిన పత్రిక-2026 నూతన సంవత్సరంను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆయన నివాసంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తోందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా గళానిన్న వినిపిస్తున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి పాత్రికేయ బృందానికి అభినందనలు, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహబూబ్‌బాషా, వార్త రిపోర్టర్లు ఆంజినేయులు, భాస్కర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరుతో తగ్గిన క్రైమ్ రేట్




ఎస్పీ చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న సిఐ, శ్రీకాంత్ యాదవ్




ఎస్పీ చేతులు మీదుగా ప్రశంస పత్రం అనుకుంటున్నా సిఐ, వెంకటేశ్వర్లు



ఎస్పి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ట్రాఫిక్ సిఐ ,గోపాలుడు

( మొదటి పేజీ తరువాయి ) విశ్లేషణ కీలకంగా నిలిచాయి. శారీరక నేరాలు. హత్యలు 57 నుంచి 42కు తగ్గాయి. హత్యాయత్నాలు 66 నుంచి 59కి తగ్గాయి. మొత్తం శారీరక నేరాలు 7 శాతం తగ్గుదల. కిడ్నాప్ కేసులు మాత్రం స్వల్పంగా 28 నుంచి 31కి పెరిగాయి. మహిళా భద్రత. మహిళలపై నేరాలు 733 నుంచి 644కు తగ్గాయి. మహిళల హత్యలు 18 నుంచి 8కు తగ్గి 56 శాతం తగ్గుదల. అత్యాచార కేసులు 40 నుంచి 37కు తగ్గాయి. మ్యారిటల్ క్రైమ్స్ 413 నుంచి 322కి తగ్గాయి. పోక్సో కేసులు 83 నుంచి 71కి తగ్గాయి. ఆపరేషన్ ట్రేస్ ద్వారా40 మంది బాలికలు, మహిళలను సురక్షితంగా రికవరీ చేశారు.

ఇదే సందర్భంలో మిస్సింగ్ కేసులు మొత్తం 836 కేసులు నమోదు కాగా, 613 కేసులు ఛేదించారు. ఇంకా 223 కేసుల దర్యాప్తు కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదాలు 544 నుంచి 496కు తగ్గాయి. మృతులు 343 నుంచి 291కి తగ్గారు. గాయాలు 652 నుంచి 555కి తగ్గాయి 15 శాతం తగ్గుదల. డ్రంకన్ డ్రైవ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ అమలు ఫలితాలిచ్చాయి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు169 నుంచి 127కి తగ్గి ,25 శాతం తగ్గుదల. ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాలు 32 శాతం పెరిగాయి. మొత్తం నష్టం 11.25 కోట్లు. అయితే పోలీసుల జోక్యంతో 67.92 లక్షలు నిలిపివేయడం సాధ్యమైంది.

13 ఎన్డీపి ఎస్ కేసులు, 51 మంది అరెస్టులు. 19.6 కిలోల గంజాయి స్వాధీనం. రెండు కేసుల్లో 22 మందికి జైలు శిక్షలు. లోక్ అదాలత్. 12,326 కేసులు పరిష్కారం. 35 కేసుల్లో 61 మందికి శిక్షలు, 8 మందికి యావజ్జీవ కారాగార శిక్షలు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్. 1,35,572 ఈచలానాలు, 3.93 కోట్ల ఫైన్. డ్రంకన్ డ్రైవ్ కేసులు 3,005. డ్రోన్ పోలీసింగ్. 22 డ్రోన్లు, 42 పోలీస్ స్టేషన్ల పరిధిలో వినియోగం. జూదం, ఓపెన్ డ్రింకింగ్ కేసులపై నిఘా. డయల్ 100 , 112. సగటు స్పందన సమయం 12 నిమిషాలు. ఆత్మహత్యాయత్నాలను అడ్డుకునిపలువురి ప్రాణాలు కాపాడారు. మీ మొబైల్ ,మీ ఇంటికి కార్యక్రమంలో 1,025 ఫోన్లు , 2.13 కోట్ల విలువ రికవరీ. ఈ కృషికి గాను అనంతపురం పోలీసులకు రాష్ట్ర పోలీస్ అవార్డు ఏబిసిడి 2025 లభించింది. సమర్థవంతమైన పోలీసింగ్, ప్రజల సహకారం, సాంకేతిక వినియోగంతో అనంతపురం జిల్లాను మరింత సురక్షితంగా మార్చడమే మా లక్ష్యం అని జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ స్పష్టం చేశారు . అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, పోలీసులు, సచివాలయ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రంలో అందజేశారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణం :మంత్రి సవిత

### ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాల ప్రదానంసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విశేష సేవలకు గుర్తింపు



ప్రశంశాపత్రాలు అందజేస్తున్న మంత్రి సవిత



ఉత్తమ కార్యకర్తలతో మంత్రి సవిత

పెనుకొండ డిసెంబర్ 31 ( ప్రభాతవార్త) :

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, పార్టీకి ఊపిరి అని మంత్రి సవిత అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విశేష సేవలు అందించిన ఉత్తమ కార్యకర్తలను గుర్తిస్తూ, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రశంసాపత్రాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బుధవారం పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన 151 మందికి మంత్రి సవిత ప్రశంసాపత్రాలను అందజేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారిందని, తెలుగుదేశం పార్టీకి తరగిపోని ఆస్తి కార్యకర్తలేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా మరింత స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండి తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు, ఐదు మండలాల కన్వీనర్లు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, సింగల్ విండో చైర్ పర్సన్ పోతిరెడ్డి, పార్టీ నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, గుట్టురు సూర్యనారాయణ, కురుబవాండ్లపల్లి సోమశేఖర్, అమ్మవారిపల్లి వాసుదేవరెడ్డి, గుట్టురు, ఆదిశేషు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రంపేట పంచాయతీల్లో పింఛన్లు పంపిణీ చేసి నఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పింఛన్ల పంపిణీ జరుగుతోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పేర్కొన్నారు .బుధవారం ఉదయం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయ తీలోని చైతన్య నగర్ లో పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారు పింఛన్లు అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన కిందిస్థాయి నాయకుడు దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు నేరుగా లబ్ధిదారులు వద్దకు వెళ్లి పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. జనవరి 1వ తేదీన సెలవు రోజు కావడంతో 31వ తేదీనేపిం ఛన్లుఇస్తున్నామన్నారు. ఒక అనంతపురం పార్లమెంట్ లోనే 120 కోట్ల రూపాయలు పింఛన్లు అందుతోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో 11 కోట్ల రూపాయలు పిం ఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. తొలి ఐదు సంత కాల్లోనే పింఛన్లు పెంపు ఉందన్నారు. వెయ్యి రూపాయలు పెంచేం దుకు వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుందని.. తాము ఒక సంత కంతోనే పింఛన్లు పెంచినట్లు తెలి పారు. అర్హతను బట్టి వృద్ధులు, వికలాంగులు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వారికి 4 నుంచి 15 వేల రూపాయల వరకు ఇస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద పదివేల కోట్ల రూపాయలు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అందజేసినట్లు తెలిపారు. శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు సౌక ర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వం టి ఎన్నో పథకాలు అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, శ్రీధర్‌రావు, కక్క లపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్య దర్శి యు.హిదయాతుల్లా, సచివాలయ ఉద్యోగులు, స్థానిక టిడిపి నా యకులు కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ దారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

## కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో ఏపీ అడుగులు

### సంక్షేమం ,అభివద్ధిఅమలుతో ప్రజలకు చంద్రబాబు సుపరిపాలన మహిళల ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు పెద్దపీట



మహిళలకు ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 31 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వంలో సంక్షేమం ,అభివృద్ధి పథకాలు అమలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి ఆరామంలో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 మాసాలలో సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజలకు ఒక సుపరిపాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం పెన్షన్ల పెంపుతో సంక్షేమానికి నాంది పలికిందన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడ ఇంత పెద్ద ఎత్తున అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఏది లేదని కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 34998 మంది పేదలకు నెలకు 18 కోట్లు పైగా ఏడాదికి 184 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక పుట్టపర్తి నియోజకవర్గం లోని పంపిణీ చేస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు. రాష్ట్రంలో రూ. 2700 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీకి ఖర్చు చేస్తోందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో 67 లక్షల మంది విద్యార్థులకు వారి తల్లి ఖాతాల్లో పదివేల కోట్లకు పైగా డబ్బులు జమ చేస్తుందని వెల్లడించారు అంతేకాకుండా ఆగస్టు 15న ఏపీలో శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా 3.25 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూర్తోందని తెలిపారు. ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తూ ఏడాదికి ఒకొక్క మహిళకు రూ.3600 లబ్ది చేకూరుతోందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో 64 కోట్లకు పైగా రైతులకు వారి ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రముఖ కంపెనీలు గూగుల్ ,రిలయన్స్, కాంగ్నిజెంట్ రేమండ్స్ వంటి పరి శ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవుతో ఏపీ పెట్టుబడుల హబ్ గా మారిం దని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఏపీలో వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రిప్పు స్పింకర్లు డ్రోన్లు సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని లభించే పంటల సాగు వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభు త్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా మహిళల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు మహిళా ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసినట్టు తెలిపారు. ఇంట్లో మహిళ బాగుంటే ఆ ఇల్లు కూడా బాగుంటుందనే మన పెద్దలు చెప్పిన మేరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేసి వారికి అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల మద్దతుతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దుతానని 2026 నూతన సంవత్సరం నుంచే అభివృద్ధికి నాంది పలకాలని అందుకు ప్రజల భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం పుట్టపర్తి కొత్తచెరువు, బుక్క పట్నం మండలానికి చెందిన 250 మంది మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డి.ఎస్.ఓ.వంశీకృష్ణారెడ్డి ,గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ చేతుల మీదుగా ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పుట్టపర్తి ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర సందర్భంగా కేకును కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తహసిల్దార్, కళ్యాణ్, సత్యసాయి జిల్లా ఎల్పీజీ గ్యాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ , వెంగళమ్మ చెరువు సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి , మున్సిపల్ ఏఈ దేవి మెప్మా అధ్యక్షురాలు పద్మావతి ,టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,పుల్లప్ప, బేకరీ నాయుడు, మంజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### రాళ్లనంతపురంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని - ఎమ్మెల్యేకు సురేంద్ర బాబుకు అడుగడుగున జననీరాజనం - నూతన సంవత్సరానికి ఒక రోజు ముందే పెన్షన్లు అందడంతో లబ్ధిదారుల హర్షం వ్యక్తం



వృద్ధురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

కంబదూరు , డిసెంబర్ 31, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. కంబదూరు మండలం రాళ్లనంతపురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అంతకుమునుపు కూటమినేతలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి, వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని ఒకరోజు ముందే లబ్ధిదారులకు పింఛన్ అందే విధంగా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవడం పట్ల పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో 3 వేలుగా ఉన్న పెన్షన్ ను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి 4వేలకు కు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కంబదూరు నుంచి రాళ్లనంతపురం వరకు 3 కోట్ల వ్య యంతో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టేలా త్వరలోనే చర్యలు తీసుకుం టామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారన్నారు. ప్రభుత్వ నిధులను పక్కదారి మళ్లించి అవినీతికి పాల్పడే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీటీపీ ప్రాజెక్ట్ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలియజేశారు. ఆ గ్రామంలో పాఠశాలను సందర్శించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, మసీదుకు వెళ్లి ముస్లిం సోదరులతో ఆప్యాయంగా మాట్లాడారు మసీదు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ప్రశంస పత్రాలను అందజేశారు. మేళ్ళ కుంట గ్రామంలో నిర్వహించిన పోలేరమ్మ జాతరలో పాల్గొని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి, నాయకుల ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## అనంత లోవాడ వాడలా న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభం

### ఆశల పల్లకిలో నేతలు కేకుల దుకాణాల వద్ద క్యూ కట్టిన ప్రజలు

అనంతపురం, డిసెంబర్ 31, (ప్రభాతవార్త బ్యూరో)

2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 సంవత్సరం నకు స్వాగతం పలుకుతూ అనంతపురం జిల్లాలో బుధవారం రాత్రి నుంచి పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ముఖ్యంగా బేకరీలు వద్ద న్యూ ఇయర్ కేకులు కొనేందుకు ప్రజలు ఎగబడ్డారు. న్యూ ఇయర్ సంబరాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి అనంతపురంలోని ప్రధాన కాలనీలో కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో న్యూ ఇయర్ కు స్వాగతం పలుకుతూ చిందులు వేశారు. ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద గురువారం న్యూ ఇయర్ వేడుకలకు సిద్ధం చేస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు కొత్త సంవత్సరం తమ కలిసి రావాలని ఆశిస్తున్నారు. వివిధ పథకాల కింద అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులు యోచిస్తూ కొత్త సంవత్సరం తమకు కలిసి రావాలని ఆశిస్తున్నారు..

## బాలికల ఆశ్రమ పాఠశాలకు మహర్దశ

### ఫలించిన ఎమ్మెల్యే కాలవ ప్రయత్నం గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాలకు రూ.12.27 కోట్లు మంజూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

రాయదుర్గం డిసెంబర్ 31 ప్రభాతవార్త

అర్థాంతరంగా ఆగిపోయిన గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.12.27 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వెనకబడ్డ తరగతుల సంక్షేమ శాఖ సంచాలకులు నిధులు మంజూరు చేస్తూ జిల్లా అధికారులకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ప్రయత్నిస్తూ వస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్ లో బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవితమ్మను గోనభావికి ఆహ్వానించి పాఠశాల పరిస్థితిని వివరించారు. 2016లో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల మంజూరు చేయగా... 2017 లో రూ.24కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.11.73 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు చేపట్టారు.

అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గోనబావి ఆశ్రమ పాఠశాల నిర్మాణ పనులను పూర్తిగా ఆపించింది. ఐదేళ్ల పాలనలో నయా పైసా కూడా విడుదల చేయ లేదు. దాంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిన నిర్మాణ పనులు పూర్తికి ఎమ్మె ల్యే ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. మంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి పాఠశాల పరిస్థితిని తీసుకెళ్లారు. రేకుల షెడ్డులో పాఠశాల నిర్వహణ ఉందని, కనీస సౌకర్యాలు లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. భవన నిర్మాణాలకు అవసరమైన విధులు కేటాయించాలని విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు ముఖ్యమంత్రి, మంత్రి సానుకూలంగా స్పందించారు. గోన బావి ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధుల కేటాయింపుకు ఆదేశాలు ఇచ్చారు. దాంతో బీసీ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ ఈనెల 29న రూ.12.27 కోట్ల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల మంజూరు తో ఆద్ధాంతరంగా ఆగిన భవన నిర్మాణ పనులు త్వరలో పునః ప్రారంభం కానున్నాయి. నిధుల మంజూరులో వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తాజా అంచన వ్యయం రూ.35.73 కోట్లకు చేరుకుంది.

## ప్రజలకు మరింత మెరుగ్గా ఆర్డీఓ కార్యాలయంలో సేవలు

### అధికారికంగా నేటి నుండి మొదలైన ఆర్డీఓ కార్యాలయ సేవలు



మహిళలకు ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

మడకశిర టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ తీరింది. ఆర్డీఓ కార్యాలయం చుట్టూ తిరగాలంటే కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సిన అవసరం తప్పింది. కేవలం కూతవేటు దూరంలో ఆర్డీఓ కార్యాలయం మడకశిర ప్రజలకు అందుబాటులోకి వచ్చేసింది. దశాబ్దాల తరబడి కలగానే మిగిలిపోయిన ఆర్డీఓ కార్యాలయం నేడు కార్యరూపం దాల్చడంతో మడకశిర ప్రజల కళ్లల్లో ఆనందం నెలకొంది. మడకశిరలో ఏర్పాటు చేసిన ఆర్డీఓ కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పండుగ వాతావరణంలో ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ప్రారంభించారు. ఆర్డీఓ ఆనంద్ కుమార్ మడకశిర ఆర్డీఓగా నూతన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: మడకశిర ప్రజల చిరకాల వాంఛను తీర్చే అదృష్టం నాకు దక్కడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. మడకశిరలో గతంలో పనిచేసిన ఎంతో మంది ఎమ్మెల్యేలు ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేయలేదని. ప్రజలను, వారి సమస్యలను గాలికొదిలేసి, కేవలం తమ స్వలాభాలు కోసమే మడకశిరలో పనిచేశారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మడకశిరకు వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజల సమస్యలను వివరించాను. ముఖ్యమంత్రి మడకశిరకు ఆర్డీఓ కార్యాలయాన్ని ఇస్తానని హామీ ఇచ్చారన్నారు.

నేడు ఆ హామీని అమలు చేశారు. మడకశిరకు ఆర్డీఓ కార్యాలయాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి మండలికి నా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు. మడకశిర ప్రజలు తమకు అందుబాటులోకి వచ్చిన ఆర్డీఓ కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. మడకశిరలో ఈ 18నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం. రహదారులు, సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, శ్మశాన వాటికలు ఏర్పాటు, ఇళ్ల స్థలాలకు చర్యలు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాము. ప్రతి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నాం. శాఖలకు సంబంధించిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నాం. నేటి నుండి ఆర్డీఓ కార్యాలయం కూడా నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది అదేవిధంగా అందుబాటులో ఉంటుంది అని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.